**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విలేకరులుగా పనిచేయడానికి ఆహ్వానిస్తున్నాము. సామాజిక దృక్పదం, అవినీతి, అక్రమాలపై అక్షర గళాన్ని వినిపించే దమ్మున్న విలేకరులు 'అక్షర వెలుగు' తెలుగు దిన పత్రికలో పని చేయడానికి ఈ క్రింది మేయిల్ అడ్రస్‌కు వివరాలను పంపండి

Mail: aksharavelugudaily@gmail.com

8985893382



www.aksharavelugu.com

# అక్షర వెలుగు

జనం కోసం - మన అక్షరం

తెలుగు దిన పత్రిక

ఆది వారం

22. 05. 2022

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్

సంపుటి - 01, సంచిక-85

పేజీలు - 4 వెల రూ. 5

ఎడిటర్ :
గోసుకొండ పృద్విరాజు

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak


# అఖిలేశ్‌తో కెసిఆర్ భేటీ
## తాజా రాజకీయాలపై చర్చ

దేశంలో ప్రత్యామ్నాయ ఎజెండా అవసరం ■ మోడీ నిరంకుశ విధానాలపై ఉమ్మడి పోరాటం



కేసీఆర్ నివాసంలో జరుగుతున్న ఈ సమావేశంలో ఇరువురు నేతలు దేశంలోని తాజా పరిస్థితులపై చర్చించారు. దేశంలో మోడీ నిరంకుశ విధానాలు ఎండగట్టి ప్రజలను ఏకతాటిపికి తీసుకుని వచ్చే అంశాలపై ఇరునేతుల చర్చించారని తెలుస్తోంది. ఇప్పటికే బలమైన కేంద్రం-బలహీన రాష్ట్రాలు, బలవంతపు సంస్కరణల అమలు, నిధుల కేటాయింపులో వివక్ష వంటి అంశాలపై రాష్ట్రాల హక్కులను బలంగా ప్రశిస్తున్న కేసీఆర్ ఇవే విషయాలను అఖిలేశ్‌తో చర్చించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలను గట్టిగా ఎండగట్టాల్సిన అవసరం ఉందని ఇరువును నేతలు అభిప్రాయపడ్డారు. ప్రత్యామ్నాయ వేదికగా ఒక్కటి కాకపోతే బిజెపి ఒంటెత్తుపోకడలను నిలువరించలేమని ఇరువురు నేతలు ఏకాభిప్రాయానికి వచ్చారని తెలుస్తోంది. దేశంలో గతంలో ఎప్పుడూ లేనంతగా బిజెపి నిరంకుశ విధాలను అవలంబిస్తోందని కెసిఆర్ ప్రస్తావంచారు. ఇటీవల జరిగిన ఉత్తరప్రదేశ్ ఎన్నికల గురించి ప్రస్తావన వచ్చినట్లు సమాచారం. ప్రత్యామ్నాయ కూటమి, ప్రాంతీయ పార్టీల అవసరం గురించి చర్చించినట్లు తెలుస్తున్నది. దేశవ్యాప్తంగా పదిరోజుల పాటు సీఎం కేసీఆర్ పర్యటించనున్నారు. ఇందులో భాగంగా పలువురు రాజకీయ, ఆర్థిక, జాతీయ మీడియా ప్రముఖులతో కేసీఆర్ సమావేశమవనున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఢిల్లీ నుంచి చండీగఢ్‌కు వెళ్లారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన రైతు ఉద్యమంలో అసువులు బాసిన సుమారు 600 రైతు కుటుంబాలను సీఎం కేసీఆర్ పరామర్శిస్తారు. ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షల చొప్పున చెక్కుల పంపిణీ చేస్తారు.



# కెసిఆర్‌ను దంచుడే.. వచ్చే యేడు దించుడే..

■ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వరంగల్ డిక్లరేషన్ అమలు
■ రైతులు చేయిచాచి అడుక్కునే పరిస్థితి రానీయం
■ అక్కన్నపేటకు రాహుల్ గాంధీని తీసుకొస్తాం
■ జయశంకర్ గ్రామంలో రచ్చబండలో రేవంత్ రెడ్డి

**హన్మకొండ, మే 21 (అక్షర వెలుగు)** కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వరంగల్ రైతు డిక్లరేషన్ లోని అన్ని హామీలను నెరవేరుస్తామని టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వడం చేతకాని కేసీఆర్... రూ. 5 లక్షల బీమా ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని కేసీఆర్ ను దంచుడేనని... వచ్చే ఎన్నికల్లో అధికారం నుంచి దించుడేనని పేర్కొన్నారు. తమ కార్యకర్తల జోలికొస్తే ప్రగతి భవన్ గోడులు బద్దలు కొడతామని హెచ్చరించారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ పై కేసీఆర్ కక్ష కట్టారని, అందుకే ఆయన పేరు కాలగర్భంలో కలిసేలా కేసీఆర్ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. శనివారం ఆత్మకూరు మండలంలోని ప్రొఫెసర్ జయశంకర్ స్వగ్రామం అక్కంపేటలో నిర్వహించిన రచ్చ బండ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం దళిత వాడను సందర్శించి... సిలువేరు జానీ కుటుంబసభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేసీఆర్ పాలనలో ప్రొఫెసర్ జయశంకర్ సొంత ఊరు అక్కంపేట నిరాదరణకు


2వ

# వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం: ఉత్తమ్



**సూర్యాపేట, మే 21 (అక్షర వెలుగు):** 2023 మేలో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు రావడం ఖాయమని ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి జోస్యం చెప్పారు. కాంగ్రె÷- అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 అసెంబ్లీ సీట్లు గెలుస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతులను సీఎం కేసీఆర్ పరామర్శించ లేదని తప్పుబట్టారు. కానీ.. పంజాబ్ రైతులకు నగదు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్రాన్ని టీఆర్ఎస్ నేతలు లూటీ చేస్తున్నారని ఉత్తమ్‌కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఇక్కడి రైతులను పట్టించుకోని కెసిఆర్ ఉత్తరాది రైతులపై లేని ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు.

# రాజీవ్‌కు సోనియా తదితరుల నివాళి



- దేశంలో టెక్నాలజీకి ఆద్యుడు రాజీవ్
- వర్ధంతి సందర్భంగా భట్టి తదితరుల నివాళి
- రచ్చబండలో పాల్గొన్న భట్టి, పొన్నాల
- కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్‌లో అడ్డుకున్న టిఆర్ఎస్

హైదరాబాద్, మే 21 (అక్షర వెలుగు): దేశంలో టెక్నాలజీ

హైదరాబాద్‌లో రేవంత్ తదితరుల శ్రద్ధాంజలి

**న్యూఢిల్లీ, మే 21 (అక్షర వెలుగు):** స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళి అర్పించారు. ఢిలకలీలో రాజీవ్ సమాధి వద్ద సోనియా,ప్రియాంకలు నివాళి అర్పించారు. కాంగ్రెస్ నేతలుపలుఉవరుకూడా హాజరై రాజీవ్‌కునివాళి అర్పించారు. హైదరాబాద్



2వ



# యాదాద్రిని దర్శించుకున్న మంత్రి సత్యవతి

కెసిఆర్ పర్యటన దిగ్విజయం కావాలని ఆకాంక్ష



**యాదాద్రి, మే 21 (అక్షర వెలుగు):** కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి రాష్ట్రానికి రావాల్సిన అధికారాలు, సంక్షేమ పథకాలు అమలు చేసే విధంగా సీఎం కేసీఆర్ చేపట్టిన దేశ యాత్ర దిగ్విజయం కావాలని మంత్రి సత్యవతి రాథోడ్ ఆకాంక్షించారు. శనివారం ఉదయం కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకున్న మంత్రి..

2వ

# రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి రాచరిక పాలన

- ఇక్కడి సమస్యలు పరిష్కరించలేక దేశాటన
- కెసిఆర్ ఢిల్లీ పర్యటనపై మండిపడ్డ ఈటెల రాజేందర్



**హైదరాబాద్, మే 21 (అక్షర వెలుగు):** తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఢిల్లీ టూర్‌పై ద్ భాజపా ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అసలు పొలిటికల్ టూరిస్ట్ ఎవరో టీఆర్ఎస్ చెప్పాలని డిమాండ్

2వ

# రైతులను ఆదుకుంటే విమర్శించడమా

- విపక్షాల తీరుపై మండిపడ్డ నిరంజన్ రెడ్డి



**హైదరాబాద్, మే 21 (అక్షర వెలుగు):** రైతులకు సాయంపై కాంగ్రెస్, బీజేపీలు చిల్లర రాజకీయాలు చేస్తున్నాయని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో సాగుచట్టాలకు వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసిన రైతులకు అండగా నిలవాల్సిన అవసరముందని చెప్పారు. రైతుల పోరాట ఫలితంగానే ప్రధాని మోదీ సాగు చట్టాలను వెనక్కి తీసుకున్నారని తెలిపారు. రైతు కుటుంబాలకు సాయం చేస్తున్న

2వ

# మత్స్య సంపదలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామి

- కెసిఆర్ ప్రోత్సాహంతో మత్స్య సంపద పెంచేందుకు కృషి
- పెబ్బేరులో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి తలసాని




**వనపర్తి, మే 21 (అక్షర వెలుగు):** మత్స్య సంపదలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మత్స్య సంపదను పెంచేందుకు కృషి చేశారన్నారు. రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డితో కలిసి

# భద్రాచలంలో భారీగా గంజాయి పట్టివేత

**కొత్తగూడెం, మే 21 (అక్షర వెలుగు):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీగా గంజాయి పట్టుబడింది. భద్రాచలంలో ఆబ్కారీశాఖ అధికారులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఏపీ నుంచి వస్తున్న కారులో గంజాయి ప్యాకెట్లు లభించాయి. దుండగులు ఆంధ్రప్రదేశ్ నుంచి

2వ



# పెరిగిన ధాన్యం దిగుబడులు

మద్దతు ధరలకు కొనుగోళ్లు



**భద్రాద్రి కొత్తగూడెం, మే 21 (అక్షర వెలుగు):** గత ఏడాదితో పోలిస్తే

2వ

# నలుగురు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల బదిలీ

**హైదరాబాద్, మే 21 (అక్షర వెలుగు):** రాష్ట్రంలో పలువురు అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. నలుగురు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సోమేశ్ కుమార్ ఆదేశాలు జారీచేశారు. వికారాబాద్ అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్ మోతీలాల్‌ను

# రైతు సంక్షేమ కార్యక్రమాలే శ్రీరామరక్ష

నిరంతర కరెంట్‌తో తెలంగాణ ప్రగతి ♦ నీటి సరఫరాలతో కోనసీమగా పల్లెలు

**సిద్దిపేట, మే 21 (అక్షర వెలుగు):** రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని అటవీ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. రైతులు కెసిఆర్‌ను నమ్మారని అన్నారు. కెసిఆర్ కూడా వారి సంక్షేమం విషయంలో రాజీ పడలేదన్నారు. 24గంటల కరెంట్, పెట్టుబడి, బీమా అన్నవి దేశంలో ఎక్కడా లేవన్నారు. కేసీఆర్ రాష్ట్ర సాధనకు చేసిన కృషి, స్ఫూర్తి, పట్టుదలను

2వ



# ఇక చకచకా మిషన్ భగీరథ పనులు

- పెండింగ్ పనుల పూర్తికి కసరత్తు

**మెదక్, మే 21 (అక్షర వెలుగు):** గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించి, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం కింద మిగిలిన పనులు కూడా చకచకా కొనసాగుతున్నాయి. ఇక పనులు సత్వరం పూర్తవుతాయని అధికారులు అంటున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేసి ముందుకు సాగేలా ప్రణాళిక చేస్తున్నారు. విడుదలైన నిధులతో ట్యాంకు నిర్మాణం పనులు చకచకా చేపడుతున్నారు. నిర్మాణ పర్యవేక్షణను ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ విభాగానికి

2వ

# మార్కెట్ యార్డుల్లో వసతులు లేక రైతులు విల విల



**చౌటుప్పల్, మే 21 (అక్షర వెలుగు):** శని వారం కల్లాలలో రైతుల కన్నీళ్లు కార్యక్రమంలో భాగంగా భువనగిరి లోక్ సభ నియోజకవర్గం కన్వీనర్ అంతటి హరిప్రసాద్ నాయకత్వంలో చౌటుప్పల్ మండలం మార్కాపురం గ్రామం లోని ఐకెపి సెంటర్లో, చౌట్టుప్పల్ మార్కెట్ యార్డులో నల్లగొండ లోకసభ నియోజకవర్గం కన్వీనర్ ఎమ్ డి అఫ్జల్ సలీమ్ నాయకత్వములో పానగల్ మండలం అర్జలా బావి ఐ కె పి కేంద్రం లో ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కమిటీ చైర్పర్సన్ శ్రీమతి ఇందిరా శోభన్, రాష్ట్రాల నాయకులతో కలిసి సందర్శించారు

2వ

## సంపాదకీయం

# పాలకులకు ఆర్థిక క్రమశిక్షణ ముఖ్యం!

రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణతో పాటు,రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించకుంటే మట్టి కరచిపోతాయని గతంలో అనేక సందర్భాల్లో చూశాం. శ్రీలంకలో ఆర్థిక పరిస్థితులు చూశాక ఆయా రాష్ట్రాలు ఉచిత పథకాలపై దృష్టి సారించాలి. గుదిబండగా మారిన పథకాలకు మంగళం పాడాలి. నితరంతరాయంగా డబ్బుల పందేరంతో ఓట్లు పొందాలన్న పథకాలను ఇక ఎంతమాత్రం కొనసాగించరాదు. ఈ డబ్బుల పందేరాన్ని అభివృద్ధిగా చూపి ప్రచారం చేసుకోవడం కూడా సరికాదు. అప్పుల భారం పెరుగుతున్న క్రమంలో ఉచితపథకాలను తగ్గించుకోవడం ద్వారా ప్రజలపై భారం పడకుండా చూడాలి. తెలంగాణను తీసుకుంటే రూపాయికి కిలో బియ్యం ధరలను పెంచాల్సిన అవసరం ఉంది. అలాగే జనాభాను మించి తెల్లకార్డులు ఉన్నాయి. వీటిని సమీక్షించాలి. బియ్యం ధరలు కనీసం పదిగా నిర్ణయించాలి. ఇది ఎపికి కూడా వర్తిస్తుంది. కుటుంబ సర్వే ప్రకారం అర్హుల జాబితాను గుర్తించాలి. అలాగే రైతుబంధు జాబితాను కూడా మళ్లీ సమీక్షించాలి. బడాభూములున్న వారికి, తోటలు, బంజరు భూములున్న వారికి రైతుబంధు సాయం అందకుండా చూడాలి. పథకాలతో ప్రజలను మచ్చిక చేసుకోవ చ్చేమో కానీ అదే అభివృద్ధి అని నమ్మించడం సరికాదు. తాగు,సాగునీటితో పాటు, విద్యుత్, రోడ్డు వసతులను సంపూర్ణంగా అభివృద్ధి చేయాలి. విద్యావైద్య రంగాలకు కేటాయింపులు పెంచి వసతులను మెరుగు పరచాలి. నిరుద్యోగ సమస్య మొత్తంగా పరిష్కరించకున్నా ఉపాధి అవకాశాలను పెంచాలి. రాజకీయాలు వేరు..అభివృద్ధి వేరు.. ఈ రెంటిని అనుసంధానిస్తూ ముందుకు సాగాలి. రాజకీయాల్లో ఏ పార్టీ అయినా హుందాగా ఉండాలి. రాజకీయాల్లో వ్యక్తిగత విద్వేషాలకు తావు ఉండరాదు. ఎపిలో జగన్ ప్రభుత్వం విపక్షాలను అణచివేయడం, కేసులు పెట్టడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. తెలంగాణలో కాంగ్రెస్, బిజెపిలను అణగదొక్కడంలో కెసిఆర్ ఎలాంటి వెనకడుగు వేయలేదని రాష్ట్ర రాజకీయాలను చూస్తే అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్, టిడిపిలు తెలంగాణలో ఉనికి లేకుండా పోవాలని కెసిఆర్ వేసిన ఎత్తుగడలు ఫలించాయి. ఆయన దెబ్బకు టిడిపి ఉనికిలేకుండా పోయింది. బెంగాల్లో కమ్యూనిస్టులు ఇదే ధోరణిలో 30 ఏళ్లపాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను, ఆకాంక్షల ను పట్టించు కోలేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. కానీ అక్కడా మమతా బెనర్జీ లాంటి వారు పుట్టుకుని వచ్చారు. కమ్యూనిస్టులను కూకటి వేళ్లతో పెకిలించారు. అయితే ఆమె కూడా అదే ధోరణిలో నిరంకుశ పాలన సాగించడంతో ఇప్పుడు మమతా బెనర్జీ పునాదులు కూడా కదులుతున్నాయి. బిజెపి అక్కడ చేస్తున్న పోరాటానికి ప్రజలు మద్దతు పలుకుతున్నారు. నిరాశా నిస్పృహ లతో ఉన్న మమతా బెనర్జీ బిజెపి నేతలపై దాడులకు దిగుతోంది. గత ఎన్నికల్లో గెలిచినా బిజెపి కూడా బలంగానే ఉందని ఉనికిని చాటింది. తెలంగాణల కూడా తొలుత తెలుగుదేశం పార్టీని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీని కోలుకోకుండా దెబ్బతీసిన కేసీఆర్, ఇప్పుడు బీజేపీ రూపంలో ప్రతిపక్షాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని ఊహించి ఉండకపోవచ్చు. పశ్చిమబెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఏ తప్పు చేశారో తెలంగాణలో కూడా కేసీఆర్ అదే తప్పు చేస్తున్నారు. పశ్చిమబెంగాల్‌లో బలంగా ఉన్న వామపక్షాలను మమతా బెనర్జీ బలహీనపరిచారు. ఫలితంగా ఆ రాష్ట్రంలో ఇప్పుడు భారతీయ జనతాపార్టీ ప్రత్యామ్నా య శక్తిగా ఎదిగింది. తెలంగాణలో కూడా ఇదే జరుగుతోంది. అసెంబ్లీలో ఒక్క సీటు కాస్తా మూడుకు పెరిగింది. బీజేపీ ఇంతలా బలం పుంజుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల తరపున ఎవరైనా ఏ ఎన్నికల్లోనైనా గెలిస్తే వారిని తమ పార్టీలోకి కలిపేసుకుంటూ వచ్చిన కేసీఆర్ బీజేపీకి చెందిన వారిని మాత్రం ఆకర్షించలేకపోయారు. అలాగే వారికి పునాదే లేదన్న ధోరణి ప్రదర్శిం చారు. కానీ ప్రజల్లో నిరసనలు నివురుగప్పితే నాయకుడు ఏ పార్టీలో అయినా పుట్టుకుని వస్తారని గమనించలేదు. ఈ కారణంగా కేసీఆర్‌కు ప్రత్యామ్నాయం కావాలనుకున్న వారికి బీజేపీనే కనిపిస్తున్నది. కమలనాథుల బలం అనూహ్యంగా పెరగడానికి ఇదే ప్రధాన కారణం. తెలంగాణ బిజెపిలో ఇప్పుడు నాయకత్వం కూడా బలంగా ఉంది. ముఖ్యంగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ దూకుడు పెంచి టీఆర్ఎస్‌ను తమ ఉచ్చులోకి లాగారు. ప్రజల్లో గూడు కట్టుకుంటున్న అసంతృప్తిని పసిగట్టడంలో టీఆర్ఎస్ నాయకత్వం విఫలమైంది. అధికారం అంతా ఒక కుటుంబం వద్దనే కేంద్రీకృతమై ఉందన్న ఆరోపణలు పెరిగాయి. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా మీడియాను దూరం పెట్టారు. కేసీఆర్ చిన్నపాటి విమర్శను కూడా స్వీకరించలేని స్థితికి చేరుకున్నారు. ఫలితంగా ప్రజల మనోభావాలను కేసీఆర్‌కు తెలియజేయడానికి పార్టీలో కూడా ఎవరూ సాహసించలేని పరిస్థితి ఏర్పడింది. జగన్ కూడా అదే ధోరణితో ఉన్నారు. అదే పనిగా పందేరం పథకాలకు పెద్దపీట వేస్తున్నారు. డబ్బులుపంచడమే అభివృద్ధి అన్న నినాదం ఎత్తుకు న్నారు. ఇది ఎంతమాత్రం సరికాదు. ఈ విషయంలో ఇకనైనా జగన్ తీరు మారాలి. మౌళిక సదుపాయాలు కల్పించడం, సౌకర్యాలు కల్పించడం, ప్రజలకు ఉపాధి అవకాశాలు పెంచడం ముఖ్యం కావాలి. అభివృద్ధి నమూనా మారకుంటే రాష్ట్రం దోగతి పాలుకకాక తప్పదు. ఈ విషయాలను గుర్తించి ప్రాంతీయ పార్టీలు పాలన సాగించాలి. అలాగే ప్రజాస్వామ్యంలో నిరంకుశ విధానాలను ఎవరు అవలంబించినా పతనం తప్పదు. అది గుర్తించకపోతే మనుగడ సాగించడం కూడా అంతే కష్టం. ప్రజల మనసెరిగి ముందుకు సాగితే ఎంతకాలమైనా ప్రజలు ఆదరిస్తారు.

పృధ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# కేంద్ర,రాష్ట్ర సంబంధాలు బలపడాలి

## సమస్యలపై పరస్పరం చర్చించాలి



**న్యూఢిల్లీ, మే 21 (అక్షర వెలుగు):** పార్టీలు వేరయినంత మాత్రాన దేశం వేరు కాదన్న విషయం ఆయా రాష్ట్రాల సిఎంలు కూడా గమనించాలి. అలాగే కేంద్ర రాష్ట్రాల మధ్య ఉన్న అధికారిక సంబంధాలు వేరు. కేంద్రం కూడా పెద్దతరహాలో రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అప్పుడే కేంద్ర రాష్ట్రాల మధ్య బంధం బలోపేతం అవుతుంది. నీతి ఆయోగ్ ఏర్పాటు సందర్భంగా ప్రధాని మోడీ కూడా కేంద్ర రాష్ట్ర సంబంధాలపై కొత్త నిర్వచనం ఇచ్చారు. కానీ మోడీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. నిధుల కేటాయింపు మొదలు, అభివృద్ధి పనులు కూడా పరస్పర విశ్వాసంతో కొనసాగించాలి. రాష్ట్రాలు తప్పుదోవ పడుతున్న సందర్భంలో అవసరమైన హెచ్చరికలు కూడా చేయాలి. ఇదే సందర్భంలో తాజాగా మారిన రాజకీయాల క్రమంలో ఆయా రాష్ట్రాల ఆర్థిక స్తితిపైనా నీతి ఆయోగ్ ద్వారా హెచ్చరికలు చేయడం మంచిదే. ఇకపోతే సిఎంలుగా ప్రతి ఒక్కరూ ప్రధానితో నిరంతరం సమీక్షించుకునే అవకాశాలు ఉండాలి. కనీసం ఒక్కో రాష్ట్రానికి ప్రధాని నెలలో ఒకరోజయినా సమయం కేటాయించి రాష్ట్రాల బాగోగులు, సమస్యలు చర్చించాలి. నీతి ఆయోగ్ సమావేశలను కూడా కనీసం మూడు నెలలకో మారయినా సమావేశ పరచి చర్చిస్తే మంచిది. ధాన్యం సేకరణ, నదీజలాల కేటాయింపు సమస్యలు,విద్యుత్ సమస్యలు, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలు వంటివి ఏవైనా రాష్ట్రాలతో చర్చించాలి. వాటిని విశ్వాసంలోకి తీసుకోవాలి. ఈ విషయంలో కేంద్ర రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు పెరగాలి. జగన్ కావచ్చు.. మమతా బెనర్జీ కావచ్చు.. లేదా మరే ఇతర రాష్ట్ర సిఎం అయినా కావచ్చు పాలనాపరమైన విషయాల కోసం కేంద్రంతో నిత్యం సంబంధాలు నెరపాల్సిందే. ఎవరైనా కేంద్రంతో నిరంతరాయంగా అనుసంధానం అవుతూనే ఉండాలి. ఫెడరల్ వ్యవస్థలో సిఎంలు ప్రధానిని ,కేంద్ర మంత్రులను, కేంద్ర అధికారులను కలవడం సర్వసాధారణం. ఇది విమర్శించే రాజకీయ పార్టీలు గుర్తించాలి. ఇకపోతే తెలుగు రాష్ట్రాల్లో సిఎంలుగా ఉన్న కెసిఆర్, జగన్‌లు తమకు అనుకూలమైన పద్దతిలోనే పాలన చేస్తున్నారు. తప్ప ఎలాంటి విమర్శలకు జడవడం లేదు. ఇదే సందర్భంలో కేంద్ర రాష్ట్రాల మధ్య పన్నుల విధానంలో పారదర్శకత ఉండాలి. జిఎస్టీ విషయంలో ప్రధానంగా చర్చించాలి. ఏయే రంగగాలు కదులేవుతున్నదీ చర్చించాలి. రాష్ట్రాల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందగలదన్న విశ్వాసంతో కేంద్రం ముందుకు సాగాలి. అవినీతి విషయంలో కూడా ఎవరు చేసినా చట్టబద్ధంగా శిక్షకు గురి కావాల్సిందే. ఇందులో బెదిరింపు రాజకీయాలకు తావుండరాదు. ఇకపోతే పలు పెండింగ్ ప్రాజెక్టులు, జిఎస్టీ నిధుల విడుదలకు సంబంధించి కేంద్రంతో సమస్యలు ఉండనే ఉన్నాయి. ఇవన్నీ కూడా పరిష్కరించుకోవడం సిఎంల కర్తవ్యం. ఇవన్నీ చక్కబెట్టుకోవడం కోసం ఢిల్లీకి వెళ్లాల్సిందే. కేంద్ర రాష్ట్ర సంబంధాలు వేరు..రాజకీయ పోరాటాలు వేరని గుర్తించాలి. రాష్ట్రాలకు సంబంధించి అనేక సమస్యలను ఎప్పుడూ నిలదీయడంలోనూ వెనకడుగు వేయరాదు.

## రైతు సంక్షేమ కార్యక్రమాలే శ్రీరామరక్ష

(మొదటి పేజి తరువాయి) ప్రజలు మర్చిపోవద్దన్నారు. మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసి కేసీఆర్ ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని కొనియాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందో గుర్తించి ఆదరించారని వెల్లడించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉమ్మడి పాలనలో కరెంటు కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఊళ్లల్లో సింగిల్‌ఫేస్ కరెంటే ఎప్పుడొస్తుందో, ఎప్పుడు పోతుందో తెలిసేది కాదు. పెళ్లో, చావో ఏదై నా కార్యం ఉంటే కరెంట్ లైన్‌మెన్ల నుంచి ఏఈలు, డీఈల దాకా బతిమిలాడాల్సి వచ్చేది. కరెంటు లేక ఇళ్లల్లో వ్యక్తిగత అవసరాలకు నీరు లేక నానా ఇబ్బందులు పడాల్సి వచ్చేది. ఇక త్రీఫేస్ కరెంట్ గురించి చెప్పనలవి కాదు. ఏ అర్ధరాత్రో, అపరాత్రో వచ్చేది. కరెంట్ వచ్చే సమయాన్ని చూసుకుంటూ రైతు నిద్రలేక పడిగాపులు కాయాల్సి వచ్చేది. దీంతో రైతులు అర్ధరాత్రులు పొలంబాట పట్టి విద్యుత్‌షాక్‌తో, విషపురుగుల బారిన పడి తనువు చాలించాల్సి వచ్చేది. స్వరాష్ట్రంలో ఆ పరిస్థితి లేదు. 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను రైతులకు అందిస్తూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నదిని అన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలని, ఇప్పుడు ప్రజల అభివృద్ధే ముఖ్యమని కెసిఆర్ నిరూపించారని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ముందుచూపుతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిందని, గోదావరిలో వృథాగా వెళ్లే జలాలను బీడు భూ ములకు మళ్లించాలనే సంకల్పం గొప్పదన్నారు. కాళేశ్వరం నుంచి గంగ పారుతున్న దృశ్యాలు ఇక్కడి రైతాంగానికి తీపి కబురని అన్నారు. ఈ ప్రాజెక్టు భావితరాలకు మేలు చేయడమే గాకుండా అన్నదాతలకు ఇక నీటి భరోసా ఇస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేయడంలో టీం వర్క్ చేశారని పేర్కొంది. ప్రజల సమస్యలను అప్పటికప్పుడే పరిష్కారానికి కృషి చేయడాన్నిఅభినందించారు. రైతులకు 24 గంటలు ఉచితంగా నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్న ఘనత దేశంలో సీఎం కేసీఆర్‌కే దక్కుతున్నదని అన్నారు. రైతును రాజును చేయడమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. నేడు గజ్వేల్ నియోజకవర్గం మరో కోనసీమగా మారి విపరీతంగా ధాన్యం ఉత్పత్తి అయ్యిందన్నారు.

## యాదాద్రిని దర్శించుకున్న మంత్రి సత్యవతి

(మొదటి పేజి తరువాయి) లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనానంతరం ఆలయ అర్చకులు మంత్రికి వేదాశీర్వచనం చేశారు. అంతకుముందు ఆలయ అధికారులు మంత్రి సత్యవతికి ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి సత్యవతి మాట్లాడుతూ.. యాదాద్రి నిర్మాణం అనంతరం స్వామివారి ఆలయం అద్భుతంగా ఉందని చెప్పారు. మహా సంప్రోక్షణకు రాలేకలేకపోయానని, అందువల్ల స్వామి వారిని దర్శించుకునేందుకు కుటుంబసమేతంగా వచ్చినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ హక్కులను కేంద్రం హరిస్తుందన్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు సీఎం కేసీఆర్ నడుంబిగించారని చెప్పారు. ఈ నేపథ్యంలోని వివిధ రాష్ట్రాల నాయకులతో సీఎం వరుసగా సమావేశమవుతున్నారని వెల్లడించారు. సీఎం చేపట్టిన యాత్ర జయప్రదం కావాలని ఆకాంక్షించారు.

# బేగంపేటలో వ్యాపారి హత్య.. అమానుషం !

- హత్య కేసులో నిందితుల అరెస్ట్
- కులహత్యగా గుర్తించిన పోలీసులు
- హత్యపై కుల వ్యతిరేక సంఘాల ఆందోళన



- నీరజ్ హత్యతో మాకు సంబంధం లేదు
- హంతకులను బహిరంగంగా ఉరి తీయాలి
- సంజన తల్లి మధుబాయి డిమాండ్

హైదరాబాద్,మే21(ఆర్ఎన్ఎ): బేగంబజార్‌లోని చేపల మార్కెట్ దగ్గర జరిగిన కులోన్మాద హత్యలో పోలీసులు 24 గంటల్లోనే పురోగతి సాధించారు. హత్యకు పాల్పడిన నలుగుర్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇదిలావుంటే బేంగంబజార్‌లో నీరజ్ హత్యకు నిరసనగా బంద్ పాటిస్తున్నామని బేగంబజార్, షాహీనాథ్ గంజి మార్కెట్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌లు జీవన్, రామ్ లాల్ పేర్కొన్నారు. వ్యాపారవేత్తలు అందరూ ఈ హత్యను ఖండిస్తున్నామన్నారు. నీరజ్ హత్యను నిరసిస్తూ బంద్‌లో పాల్గొన్నామని తెలిపారు. ఈ కేసులో ఫస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఫస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని జీవన్, రామ్ లాల్ డిమాండ్ చేశారు. నీరజ్ పన్వార్ (21) ను అతని భార్య సంజన బాబాయి కుమారులు, స్నేహితులు హత్య చేశారు. సీసీ కెమెరాల ఆధారంగా వారు కర్నాటక వైపు పరార్ అయ్యారని పోలీసులు గుర్తించారు. హత్య చేశారు. వీరిని కర్నాటకలోని గురుమత్కల్‌లో హైదరాబాద్ పశ్చిమ మండల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే.. నీరజ్ పన్వార్‌ను హత్య చేసి ఈ దుండగులు కర్నాటకకు పరార్ అయ్యారు. సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు వీరు కర్నాటక వైపు పరార్ అయ్యారని గుర్తించారు. వీరే కాకుండా మరో 10 మందిని కూడా అదుపులోకి తీసుకొని, టాస్క్ ఫోర్స్ పోలీసులు విచారిస్తున్నారు. హైదరాబాద్ బేగంబజార్లోని మచ్చీ మార్కెట్‌లో మరో కులోన్మాద హత్య జరిగింది. రాజేందర్ పన్వార్‌ను అనే వ్యాపారిని రాడ్లతో కొట్టి, కత్తులతో పొడిచి అమానుషంగా చంపారు. నీరజ్ పన్వార్ అదే ప్రాంతానికి చెందిన సంజనను ఏడాదిన్నర కిందట ప్రేమించి, పెండ్లి చేసుకున్నాడు. వారికి రెండు నెలల బాబు కూడా వున్నాడు. పెండ్లి అయినప్పటి నుంచే ఇరు కుటుంబాల మధ్య గొడవలు జరుగుతున్నాయి. శుక్రవారం రాత్రి ఏడున్నర గంటల సమయంలో నీరజ్ పన్వార్ బేగం బజార్ చేపల మార్కెట్ ప్రాంతంలో తన బంధువు దుకాణానికి తాతతో కలిసి వెళ్లివస్తుండగా.. ఐదుగురు దుండగులు అతని బైక్‌ను అడ్డుకొని దాడికి దిగారు. వెంబడించి విచక్షణారహితంగా కత్తులు, రాడ్లతో దాడి చేసి హత్యకు పాల్పడ్డారు. సమాచారం అందుకొన్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని నీరజ్‌ను ఉస్మానియా దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు వెల్లడించారు. మరోవైపు ఉస్మానియా మార్చురీ వద్ద కులనిర్మూలన సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కుల, మతాంతర వివాహాలు చేసుకున్న వారిని హత్య చేయడం కరెక్ట్ కాదన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 71కి పైగా పరువు హత్యలు జరిగాయని తెలిపారు. సమాజంతో పాటు తల్లిదండ్రులు, యువతలో మార్పు రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కుల, మత దురహంకారంతో ఇలాంటి హత్యలు చేస్తున్నారని మండిపడ్డారు. సక్రమమార్గం చూపించేవారు లేక యువత ఇలాంటి దారుణాలు వెళుతోందని కులనిర్మూలన సంఘం నేతలు వ్యాఖ్యానించారు. మరోవైపు కులోన్మాదానికి బలైన నీరజ్ మృతదేహాన్ని ఉస్మానియా మార్చురికి తరలించారు. మరికొద్దిసేపట్లో నీరజ్ డెడ్ బాడీకి వైద్యులు పోస్టుమార్టం చేయనున్నారు. పోస్టుమార్టం నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా ఉస్మానియా వద్ద పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఇక చకచకా మిషన్ భగీరథ పనులు

(మొదటి పేజి తరువాయి) అప్పగించడంతో గడువులోగా పనులు పూర్తి చేసేందుకు పకడ్బందీగా చర్యలు చేపట్టారు. త్వరగా నిర్మాణం పూర్తి చేయాలనే లక్ష్యంతో పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. పలు గ్రామాల్లో వివిధ దశల్లో ట్యాంకుల నిర్మాణ పనులు కొసాగుతున్నాయి. తాగునీటి ట్యాంకులు నిర్మించి సమస్యను శాశ్వతంగా అరికట్టి త్వరగా స్వచ్ఛమైన జలం అందనుందని చెబుతున్నారు.

## భద్రాచలంలో భారీగా గంజాయి పట్టివేత

(మొదటి పేజి తరువాయి) భద్రాచలం మీదుగా ఝార్ఖండ్‌కు కారులో గంజాయిని తరలి స్తున్నారు. ఈ క్రమంలో భద్రాచలం శివారు ప్రాంతంలో కారును ఆపేందుకు ఎక్సయిజ్ శాఖ అధికారులు ప్రయత్నించారు. అయితే కారును ఆపకుండా వెళ్లిపోయారు. దీంతో కారును వెంబడించగా దుండగులు రామాలయం ప్రాంతంలో దానిని వదిలేసి పరారయ్యారు. కారును తనిఖీ చేయగా అందులో గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయి. పట్టుబడిన గంజాయి మొత్తం 150 కిలోలు ఉంటుందని అధికారులు తెలిపారు. కారును సీజ్ చేశామన్నారు.

## నలుగురు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల బదిలీ

(మొదటి పేజి తరువాయి) నాగర్‌కర్నూల్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. అదేవిధంగా హోంశాఖలో పనిచేస్తున్న కే అనిల్ కుమార్‌ను మహబూబ్‌నగర్ ఆర్డీవోగా నియమించారు. ఆందోళ్ ఆర్డీవోగా ఉన్న వీ విక్టర్‌ను హెచ్ఎండీఏలో డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ చేశారు. ఇక నిర్మల్ ఆర్డీవోగా పనిచేస్తున్న రమేష్ రాథోడ్‌ను ఆదిలాబాద్‌కు బదిలీ అయ్యారు. ప్రస్తుతం అక్కడ విధులు నిర్వహిస్తున్న జే రాజేశ్వర్‌ను రెవెన్యూ శాఖలో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీచేశారు.

## రాజీవ్‌కు సోనియా తదితరుల నివాళి


(మొదటి పేజి తరువాయి) గాంధీభవన్‌లో మల్లు భట్టివిక్రమార్క,విహెచ్ తదితరులునివాళి అర్పించారు. సోమజిగూడ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన టీపీసీసీ అధ్యక్షులు,ఎం.పి రేవంత్ రెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షుడు వి.హనుమంతరావు , వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ ,టి.పిసీసీ నాయకుడు రోహిన్ రెడ్డి తదితరులు ఉన్నారు. అలాగే జిల్లాలో పొన్నాల లక్ష్మయ్య, పొన్నం ప్రభాకర్ తదితరులు రాజీవ్‌కు నివాళి అర్పించారు.

# దేశంలో టెక్నాలజీకి ఆద్యుడు రాజీవ్



(మొదటి పేజి తరువాయి) తీసుకువచ్చింది మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. గాంధీభవన్‌లో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించారు. అలాగే కాంగ్రెస్ పిలుపు మేరకు రచ్చబండలో మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా నేదునూరులో జరిగిన రచ్చబండలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో మార్పులకు శ్రీకారం చుట్టిన నేత రాజీవ్ అన్నారు. ఇంటింటికి డ్రింకింగ్ వాటర్ పథకాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఎల్‌టీటీఈ, ఇతర భద్రతా పరమైన ఇబ్బందులను ధైర్యంగా ఎదుర్కున్న వ్యక్తి అని కొనియాడారు. హ్యూమన్ రిసోర్సెస్ మంత్రిత్వ శాఖను సృష్టించింది రాజీవ్ అని చెప్పుకొచ్చారు. జాతి సమైక్యత కోసం రాజీవ్ గాంధీ దేశం మొత్తం సద్భావన యాత్ర చేశారన్నారు. కేంద్రం నేరుగా గ్రామ పంచాయతీలకు నిధులు ఇస్తే తప్పేంటి అని ప్రశ్నించారు. రాష్ట్రాల పర్యటన కేసీఆర్ వ్యక్తి గతమని... కానీ రాష్ట్రంలో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నకిలీ విత్తనాలు, రుణాలు ఇతర సమస్యల పరిష్కారం చూపి..దేశంలో పర్యటన చేస్తే బాగుంటుందని హితవుపలికారు. ఇదిలావుంటే ధరణి పోర్టల్ వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నా రని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దాన్ని తీసేస్తామని టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య పేర్కొన్నారు. కాంగ్రెస్ రైతు రచ్చబండ కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. వరంగల్ డిక్లరేషన్ ద్వారా రైతులు పండించే పంటకు మద్దతు ధర కల్పించడంతో పాటు కౌలు రైతులకు పంట రుణమాఫీ అమలు చేస్తామన్నారు. తెలంగాణలో రైతులు ధాన్యం కల్లాల వద్ద మరణిస్తుంటే.. సీఎం కేసీఆర్ మాత్రం పంజాబ్ రైతులకు ఆర్థిక సాయం చేయడానికి వెళ్లడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రం ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తోందన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు తుంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గతంలో మ్యానిఫెస్టోలో ప్రకటించిన వాగ్దానాలను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిందని, కానీ సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోలో చేసిన వాగ్దానాలు ఎంత వరకు అమలయ్యామని ప్రశ్నించారు. మరోవైపు కరీంనగర్ జిల్లాలోని తిమ్మాపూర్ మండలం మోగిలిపాలెం గ్రామంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన రచ్చబండ కార్యక్రమాన్ని టీఆర్ఎస్ పార్టీ నాయకులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య తోపులాట ఉద్రిక్తతకు దారి తీసింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఇరు వర్గాలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. పలువురు కాంగ్రెస్, టీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## మార్కెట్ యార్డుల్లో వసతులు లేక రైతులు విల విల



(మొదటి పేజి తరువాయి) మూడుచోట్లా గూడా కల్లాలలో దాదాపు 250 మంది రైతులతో వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు పొలాల్లోని పండించిన వడ్లను ఐకెపి కేంద్రంలో మార్కెట్ యార్డులో గత నెలరోజుల నుంచి అమ్మడానికి సీరియల్ నెంబర్ కొరకు ఎదురుచూస్తున్నారు ఏ ఐకెపి కేంద్రం వెళ్ళినా ఏ మార్కెట్ యార్డ్ వెళ్ళినా రైతులందరూ సరైన వసతి లేక ఇబ్బందులు పడుతున్నారు ధాన్యాన్ని వర్షములో తడవకుండా కప్పడానికి కవర్లు లేవు, లోడ్ హామలిలు లేరు , బస్తాలు,పురికొసలు లేవు, సన్న వడ్ల గురించి ఒక్కటే ఐ కె పి కేంద్రము ఉండడము వల్ల రైతులు దాదాపు 50 కిలోమీట్ల దూరము నుండి రావలసి వస్తున్నది దీనితో రైతుల పై అన్ని రకాలుగా అదనపు భారాలు భరించి అమ్మిన పైసలు పెట్టుబడి పెట్టడానికి తెచ్చిన అప్పు పైన వడ్డీ కట్టడానికి సరిపోవుట లేదని అన్నారు ,వానకు తడిసి, ఎండకు ఎండి క్వాలిటీ బాగా లేదని ప్రభుత్వ అధికారులు సహకరించకపోవడంతో తరుగు పేరిట,వడ్లలో తేమ ఉన్నదని పేరుతో సీరియల్ మొదలయిన అధికారులు కొనుట లేదని రైతులు వాపోయారు. నెల రోజుల నుండీ కొనుగోలు కోసం ఎదురు చూస్తున్న పరిస్థితిలో ఇరుక్కపోయామన్నారు ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా 6854 ఐకేపీ సెంటర్లలో రైతు దుస్థితిని అమాద్మీ పార్టీ రాష్ట్ర సెర్చ్ కమిటీ చైర్ పర్సన్స్ ఇందిరా శోభన్ గారు మాట్లాడుతూ తడిసిన ధాన్యం మొలకలు ఎల్లి అమ్మకానికి పనికిరాకుండా పోయింది అనేకమంది రైతులు వారు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర రావడం లేదని కనీసం పెట్టుబడి కూడా రావడం లేదని తెలిపారు, పెట్టుబడి కోసం మూడు రూపాయల చొప్పున అప్పు తీసుకొస్తే కల్లాలలో ధాన్యము అమ్ముడుపోయి పైసలకి వడ్డీ కూడా సరిపోదని రైతులు ఆవేదన చెందుతున్నారని మరొకవైపు మిల్లర్లు తరుగు పేరిట దోచుకుంటున్నారని వడ్ల కుప్పలకు సరిపడ తాడిపత్రి కూడా లేని దుస్థితి ఉన్నదని వారు ప్రభుత్వాన్ని విమర్శించారు ఇదే పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ ఐకేపీ కేంద్రాల్లో ఉన్నా ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్లు ఉంది. దీనిపై ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర చైర్ పర్సన్ ఇందిరా శోభన్ తెలిపారు,మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఒక ఉద్యమం లాగా రైతుల పక్షాన నిలబడుతూ వెంటనే రాష్ట్రంలో ఉన్నటువంటి 6854 సెంటర్ లో ఉన్నటువంటి రైతులకు బాసటగా నిలుస్తూ వారి వరి ధాన్యాన్ని వెంటనే కోని న్యాయం చేలాని, మరో పది రోజుల్లో వ్యవసాయ పనులు మొదలు కానున్నాయి అనీ రైతులను రాజులు చేస్తాం, రైతు రాజ్యం తేస్తాం అన్నటువంటి ప్రభుత్వం వెంటనే స్పందించి వడ్ల కు మద్దతు ధర ఇచ్చి వారందర్నీ ఆదుకోవాలని డిమాండ్ చేశారు.భువనగిరి లోకసభ నియజకవర్గ కార్యక్రమంలో సయ్యద్ గఫార్ , రాష్ట్ర పార్టీ నాయకులు డాక్టర్ పప్పుల సుధాకర్, అడ్వకేట్యమునా, చంద్రశేఖర్ గారు, బూర సైదయ్య పాల్గొన్నారు, అదే విధముగా నల్లగొండ లోక్సభ నియోజకవర్గం కార్యక్రమం లో సెర్చ్ కమిటీ సభ్యులు డాక్టర్ అన్సారీ, కుతుబుద్దిన్, యార శ్రీను, యూసుఫ్ , ప్రవీణ్, కీర్తి అశోక్, జిల్లా నాయకులు మండల నాయకులు అనేక మంది రైతులు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# పెరిగిన ధాన్యం దిగుబడులు

(మొదటి పేజి తరువాయి) ఈ ఏడాది ధాన్యం దిగుబడి కూడా ఎక్కువగా పెరిగిందని అధికారులు అంటున్నారు. దీనికి తోడు ధాన్యం మద్దతు ధర కూడా పెరిగినందున రైతులు ఎక్కువ శాతం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే విక్రయాలు జరిపే అవకాశాలు ఉన్నాయి. దళారుల ప్రమేయం లేకుండా రైతులకు అన్ని సౌర్యాలు కల్పించారు. ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేసి రైతులకు సకాలంలో వారి ఖాతాల్లో సొమ్ములను జమ చేశారు. రైతు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతుధర ఇచ్చిన కొను గోలు చేస్తోంది. అంచనాల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రైతులకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. జీసీసీ,ఐకేపీ, కోపరేటివ్ సొసైటీల ద్వారా ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా అందుబాటులోకి గన్నీ బ్యాగ్‌లను కూడా ఉంచారు. రైతులు విక్రయానికి తీసుకు వచ్చిన ధాన్యానికి వెంటనే పేమెంట్లు చేసేవిధంగా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేస్తామని అధికారులు అన్నారు. రెండు లక్షల 30 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని నిర్ణ యించారు. ఇంకా కొన్ని ప్రాంతాల నుంచి ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంది. ప్రాజెక్టుల కింద వరి కోతలు జరగనందున చాలా ధాన్యం పొలాల్లోనే ఉండిపోయింది.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, మాతా శిశు విభాగమును సందర్శించిన బిజేపి రాష్ట్ర నాయకురాలు కన్మంత రెడ్డి శ్రీదేవి



**నల్గొండ, మే 21 (అక్షర వెలుగు):** శనివారం బిజేపి రాష్ట్ర నాయకురాలు కన్మంత రెడ్డి శ్రీదేవి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలోని మాతా శిశు వార్డును సందర్శించి అక్కడ అందుబాటులో ఉన్న సౌకర్యాలు మరియు పరిస్థితులను పరిశీలించారు. ఆమె తన బృందముతో కలిసి తల్లులకు పండ్లు మరియు బ్రెడ్‌లను పంపిణీ చేశారు. తల్లులకు మరియు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ నూతన శిశువులను చాలా జాగ్రత్తగా చూసుకోవాలని, వారి మంచి ఆరోగ్యానికి అవసరమైన పౌష్టికాహారం తల్లులు స్వీకరించాలని ఆమె సూచించారు. గర్భిణీ స్త్రీలు మరియు నవజాత శిశువులకు మంచి ఆరోగ్యాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో ప్రధాన మంత్రి మాతృవందన యోజన కింద మొదటి బిడ్డకు ఇస్తున్న నగదు ప్రోత్సాహకాన్ని ఆషా వర్కర్స్ ద్వారా తెలుసుకొని దానిని అందుకోవాలని వారికి సూచించారు. ఆసుపత్రిలో రోగులకు మరింత పౌష్టికాహారం అందించాల్సిన అవసరం ఉందని గమనించారు. సరిపడా స్థలం లేకపోవడంతో కారిడార్‌లలో పరుపులు లేకుండానే పడకలు అమర్చబడి ఉన్నాయని వారు గుర్తించారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు మరియు నవజాత శిశువులకు వైద్య సిబ్బంది మరియు వైద్యులతో సేవలతో పాటు కుటుంబ సభ్యుల వ్యక్తిగత శ్రద్ధ చాలా అవసరం. కానీ కుటుంబ సభ్యులకు కూర్చోవడానికి స్థలం లేకపోవడంతో వారు రోగి బెడ్‌ల కింద నిద్రిస్తున్నారు. మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండడం వల్ల అప్పుడే పుట్టిన శిశువుల ఆరోగ్యం దెబ్బతింటుంది. ఇప్పటికే స్థల కొరతతో సతమతమవుతున్న జిల్లా ఆసుపత్రి ఆవరణలోనే నూతన మెడికల్ కళాశాల పనిచేయడం వల్ల ఆసుపత్రిలో స్థల సమస్య మరింత తీవ్రము అయినట్లు అధికారుల చెప్పారు. తక్షణమే సరిపడా వైద్య సిబ్బందితో పాటు మాతా శిశు విభాగ పరిస్థితులను మెరుగుపరచాల్సిన అవసరం చాలా ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ బిజెపి మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు శ్రీమతి నెవరసు నీరజ, పట్టణ ఉపాధ్యక్షురాలు శ్రీమతి కూతురుర విజయ, బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి మాదగోని నరేందర్ గౌడ్, బీజేపీ నల్గొండ పట్టణ ఉపాధ్యక్షుడు కిషన్, భాజపా మహిళా కార్యదర్శి హైమ మరియు క్రాంతి కుమార్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

## నీటి నాణ్యత పర్యవేక్షణ ప్రయోగశాలను వెంటనే తెరిపించండి



- నాలుగు నెలలుగా ఆఫీసుకు తాళం వేసి ఉన్న పట్టించుకోకపోవడం సిగ్గుచేటు.
- కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రజల ఆరోగ్యం పై ఇంత నిర్లక్ష్యమా..
- బీజేపీ ఆధ్వర్యంలో నీటి నాణ్యత ప్రయోగశాల ముందు ధర్నా.
- బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి డిమాండ్.

**కరీంనగర్, మే 21 (అక్షర వెలుగు):** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న సుమారు 33 లక్షల పైగా జనాభాకు సంబంధించిన నీటి నాణ్యత పర్యవేక్షణ ప్రయోగశాల నాలుగు నెలలకు పైగా ఉద్యోగులు లేక తాళం వేసి ఉండడాన్ని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో ల్యాబ్ ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా మంత్రి గంగుల కమలాకర్ ఇంటికి కూతవేటు దూరంలో ఉన్న ఈ నీటి నాణ్యత పర్యవేక్షణ ప్రయోగశాల పై జిల్లా మంత్రి, జిల్లా కలెక్టర్ ల పర్యవేక్షణ లేకపోవడం సిగ్గుచేటని, ఉమ్మడి జిల్లా ప్రజల ఆరోగ్యం పట్ల వీరికి ఏపాటి శ్రద్ధ ఉందో ఇట్టే స్పష్టమవుతుందని బేతి మహేందర్ రెడ్డి ఆరోపించారు. ఈ నీటి నాణ్యత పర్యవేక్షణ ప్రయోగశాల మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ డైరెక్టర్ పర్యవేక్షణలో నడుస్తున్నదని, ఈ నీటి నాణ్యత పర్యవేక్షణ ప్రయోగశాల గత నాలుగు నెలలుగా కార్యాలయానికి తాళం వేసి ఉండడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు అన్ని మున్సిపాలిటీ, గ్రామాలలో నిత్యం ప్రజలు త్రాగే త్రాగు నీరు కలుషితమైందా, లేదా అని కనీసం నెలకు మినిమం రెండు సార్లు నీటి పరీక్షలు చేయాల్సి ఉండగా, ల్యాబ్ బంద్ ఉండడంతో ఎలాంటి పరీక్షలు లేకుండానే నిత్యం ప్రజలు మున్సిపల్ వాటర్ ప్రజలు తాగుతున్నారని, ఈ నీరు త్రాగడం వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు తలెత్తున్నాయని బేతి మహేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. నీటిలో ఉన్న ప్రమాద బాక్టీరియాలు, క్లోరిన్ శాతం, కలుషిత వ్యర్దాలతో ప్రజలకు అతిసార, టైఫాయిడ్, జాండిస్ లాంటి ఎన్నో ప్రాణాంతక వ్యాధులు సోకి ప్రజల ప్రాణాలు గాల్లో కలిసే అవకాశం ఉందని, ప్రజలకు వచ్చే రోగాల్లో దాదాపు 80 శాతం కేవలం తాగునీటితోనే వస్తాయని అనేక సందర్భాల్లో వైద్యులు చెప్పిన విషయం ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి గుర్తు చేశారు. ఈ ల్యాబ్ 1992 లో ప్రారంభం అయిందని, ఈ నీటి నాణ్యత పర్యవేక్షణ ల్యాబ్ లో మొత్తం స్టాఫ్ 6 పోస్టులు కేటాయించగా అందులో జూనియర్ అనలిస్ట్, ల్యాబ్ టెక్నిషియన్, ల్యాబ్ అటెండెంట్, క్లర్క్, ఇద్దరు సంపిల్ టేకర్స్ ఉండేవారని, కానీ గత మూడు ఏళ్లకు పైగా అయిదు పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఉన్న ఒక ఉద్యోగిని కూడా 317 జీ.ఓ లో భాగంగా జనవరిలో భద్రాద్రి జోన్ కు బదిలీ చేయడంతో ఆఫీసుకు తాళం పడ్డదని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా త్రాగునీటి నాణ్యత పర్యవేక్షణ ప్రయోగశాలను వెంటనే తెరిపించి గతంలో కేటాయించిన మొత్తం 6 పోస్టులను తిరిగి నియమించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి జిల్లా మంత్రి గంగుల కమలాకర్, అలాగే ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు, జిల్లా కలెక్టర్ లను డిమాండ్ చేసారు. ఈ ధర్నా కార్యక్రమంలో తాళ్లపల్లి హరికుమార్ గౌడ్, గుడిపాటి జితేందర్ రెడ్డి, జెడి భగవాన్, సత్యం, మాధవి, మాలతి, కట్ట సాయి, మర్రి జనార్దన్, పిన్నింటి శ్రీనాథ్, వడ్డేపల్లి సుమన్, హిందు కుమార్, దయ్యాల సతీష్, అవినాష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు శంకర్ నాయక్ కుటుంబానికి చేయూత



**ఇబ్రహీంపట్నం మే 21 (అక్షర వెలుగు):** రంగారెడ్డి జిల్లా మంచాల మండలం లోయపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు శంకర్ నాయక్ గత కొన్ని నెలల కిందట గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే వారి కుటుంబం దిక్కు తోచని స్థితిలో ఉందని తెలుసుకున్న టీయూడబ్ల్యూజే 143 ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు సురమోని సత్యనారాయణ వారి కుటుంబానికి చేయూతగా 100 కిలోల బియ్యం, 5000/-రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే 143 నియోజకవర్గ అధ్యక్షులు సూరమోని సత్యనారాయణ మాట్లాడుతూ, మాతో కలిసి గడిచిన 20 సంవత్సరాలు పనిచేసి ఇప్పుడు మా మధ్య లేరని ఆయనను స్మరించుకుంటూ వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.(ఎం) చంద్రప్ప ఫౌండేషన్ ద్వారా 5 వేల రూపాయల నగదు జర్నలిస్ట్ యూనియన్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు సురమోని సత్యనారాయణ 100 కిలోల బియ్యం అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పంది వెంకటేష్, టిఆర్ఎస్ పార్టీ 3వ వార్డు అధ్యక్షులు కొలుకులపల్లి రమేష్, జర్నలిస్టులు చెరుకూరి మల్లేష్, హనుమంతు సుదర్శన్, బండి మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య సంపదలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామి

(మొదటి పేజి తరువాయి) శనివారం మంత్రి పెబ్బేరు పట్టణంలోని పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం, మత్స్య కళాశాల బాలికల వసతిగృహాన్ని, చేపల చెరువు, సీసీరోడ్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రూ.4.55కోట్ల తో మత్స్య కళాశాలను ప్రారంభించామని, రూ.1.20కోట్లతో సీసీరోడ్లు, రూ.30లక్షలతో చేపల చెరువులను ఏర్పాటు చేసినట్లు సూచించారు. మత్స్య సంపదతో రాష్ట్రంలోని 30 లక్షల మంది మత్స్యకారులు లబ్ది పొందుతున్నారని, 23వేల చెరువులను జియో ట్యాగింగ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో 2018లో ప్రారంభించిన మత్స్య కారులకు చేపల పెంపకం కార్యక్రమం నేడు గ్రామ గ్రామాన విస్తరించిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా చేపపిల్లలను అందజేస్తు నీరు ఉన్న ప్రతి చెరువులో చేప పిల్లలు వదిలి వాటిని మత్స్యకారులకు అప్పగించి, జీవన ఉపాధి కల్పించినట్లు ఆయన తెలిపారు. నేడు టన్నుల కొద్ది చేపలను ఉత్పత్తి చేసే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఇది మనకు గర్వకారణమన్నారు. మత్స్య కళాశాలను అంతర్జాతీయ కళాశాలగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. అంతర్జాతయ మార్కెట్‌లో చేపలకు మంచి డిమాండ్ ఉందని, ఆ కోవలో మత్స్యకారులకు ఆర్థికాభివృద్ధి చెందేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. దేశంలోనే మత్స్య సంపదలో ప్రథమ స్థానంలో ఉందని ఆయన వివరించారు. మత్స్య కళాశాల ఏర్పాటు చేయటం ద్వారా ఉద్యోగావకాశాలు పుష్కలంగా ఉంటాయన్నారు. 26వేల పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టడం జరిగిందని, మత్స్య కళాశాలలో మొదటి బ్యాచ్‌లో 12 మంది విద్యార్థులకు జాతీయ స్థాయిలో ర్యాంకులు రావడం జరిగిందని ఆయన సూచించారు. పీజీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు. అనంతరం చేపల కట్ లెట్ బ్రోచర్లను మంత్రులు విడుదల చేశారు. కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, జడ్పీ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్, మత్స్య కళాశాల ప్రిన్సిపల్, వైస్ చాన్సెలర్ రామచంద్ర, సిబ్బంది కిషన్ కుమార్, మత్స్యశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## రాష్టాన్ని అప్పుల్లో ముంచి రాచరిక పాలన



(మొదటి పేజి తరువాయి) చేశారు. తెలంగాణ సమాజాన్ని ఎదుర్కొనే ధైర్యం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేదన్నారు. చంద్రబాబుకు పట్టిన గతే.. కేసీఆర్‌కు పడుతోందన్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో.. కేసీఆర్ పాలనపై ఈటల విమర్శలు గుప్పించారు. మంత్రులు పిచ్చి ప్రేలాపనలు ఆపి వారి శాఖలపై పట్టు సాధించాలని సూచించారు. కేసీఆర్ తీరుతో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ కుదేలైందన్నారు. ఏ రాష్ట్రంలోనైనా పర్యటించే అధికారం జాతీయ పార్టీలకుంటుదని, తనకంటే జూనియర్.. కేజ్రీవాల్ కమిట్మెంట్ చూసి కేసీఆర్ నేర్చుకోవాలన్నారు. తనది ధనికరాష్ట్రమనిచెప్పి ఎడాపెడా అప్పులు చేసిన కెసిఆర్ ఆర్థికంగా తెలంగాణను దివాళా తీసారాని అన్నారు. సీఎం కేసీఆర్ డొల్లతనాన్ని కాగ్ బయటపెట్టిందని విమర్శించారు. రాష్ట్ర అప్పు ఇప్పటికే రూ. 5 లక్షల కోట్లు దాటిందని.. కార్పొరేషన్లు ఏవీ కూడా అప్పు తీర్చే పరిస్థితి లేదని ఈటల అన్నారు. సంపన్న రాష్ట్రాన్ని కేసీఆర్ దివాళా తీయించారని మండిపడ్డారు. సంపన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణను సీఎం కేసీఆర్ దివాళా తీయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పులు చేసి రాచరికం అనుభవించడం తప్ప.. అభివృద్ధి గురించి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కేసీఆర్ డొల్లతనాన్ని కాంగ్రెస్ బయటపెట్టిందని ఈటల అన్నారు. రాష్ట్ర అప్పు ఇప్పటికే రూ. 5 లక్షల కోట్లు దాటిందని.. కార్పొరేషన్లు ఏవీ కూడా అప్పు తీర్చే పరిస్థితి లేదని వ్యాఖ్యానించారు. ఎఫ్ఆర్‌బీఎం రుణాలకు దేశమంతా ఒకే విధానం వర్తిస్తుంది. ఇక్కడి సమస్యలు పరిష్కరించే సత్తా లేకనే కేసీఆర్ దేశ పర్యటనలు చేస్తున్నారని ఈటల విమర్శించారు. ఈ ప్రాంత ప్రజల ఆశీర్వాదం పొంది... ఇప్పుడు ఈ ప్రజలనే గంగలో ముంచుతున్నారని మండిపడ్డారు. జాతీయ రాజకీయాలు చేస్తామంటూ గతంలో తిరిగిన నేతలు ఏమయ్యారో అందరికీ తెలుసన్నారు. నిరంకుశంగా వ్యవహరించిన వారికి ఏ గతి పట్టిందో అదే గతి కేసీఆర్‌కూ పడుతుందని వ్యాఖ్యానించారు.

## కెసిఆర్‌ను దంచుడే.. వచ్చే యేడు దించుడే..



(మొదటి పేజి తరువాయి) గుర్రైందన్నారు. రాష్ట్రం కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన జయశంకర్ కు కనీసం ఓ విగ్రహాన్ని కూడా కేసీఆర్ పెట్టలేదని మండిపడ్డారు. చివరకు కొండా దంపుతులే ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. అక్కంపేట గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నానని ప్రకటించిన ఆయన... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాహుల్ గాంధీని గ్రామానికి తీసుకొస్తానని హామీ ఇచ్చారు. జనియర్ కాలేజీ, పశువుల దవాఖాన, పేదలకు ఇండ్లు కట్టించడంతో పాటు గ్రామంలోని అన్ని సమస్యలను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. టీఆర్ఎస్ నేతలు కడియం శ్రీహరి, మధుసూదన చారి అక్కంపేటను అది చేస్తాం... ఇది చేస్తాం అంటూ కాలయాపన చేశారే తప్పే చేసిందేమీ లేదన్నారు. వారిద్దరూ తడిగుడ్డతో గొంతు కోసే రకమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నదాత తలెత్తుకుని బతికేలా చేస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ప్రత్యేక రాష్ట్రంలోనూ రైతులు, దళితులు, అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నిండలేదని ఆక్షేపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అన్నదాత చేయిచాచి అడిగే అవసరం లేకుండా చేస్తామన్నారు. రైతు చనిపోతే బీమా వర్తింపజేస్తున్న రాష్ట్రప్రభుత్వం.. పంటలు నష్టపోతే పరిహారం ఎందుకివ్వదని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ సందర్భంగా అక్కంపేట గ్రామాన్ని దత్తత తీసుకుంటానని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అధికారంలోకి రాగానే అక్కంపేటను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. అంతకుముందు 'రచ్చబండ' కార్యక్రమానికి హాజరైన రేవంత్‌రెడ్డికి స్థానిక నేతలు, రైతులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం ఓ రైతు పూరి గుడిసెలో పార్టీ నేతలతో కలిసి భోజనం చేశారు.

## రైతులను ఆదుకుంటే విమర్శించడమా

(మొదటి పేజి తరువాయి) కేసీఆర్‌ను అభినందించాల్సింది పోయి విమర్శించడం సిగ్గుచేటన్నారు. రైతులకు సాయంలపై విపక్షాల విమర్శలను మంత్రి నిరంజన్ రెడ్డి ఖండించారు. రైతుబీమా పథకం ప్రపంచంలో ఎక్కడా లేదని మంత్రి వెల్లడించారు. తెలంగాణలో ఇప్పటివరకు 80 వేల 755 కుటుంబాలకు రైతుబీమా అందించామన్నారు. కాగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రైతుబీమా పథకం అమలు చేసే దమ్ముందా అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అని చెప్పారు. కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడమంటే గొర్రె కసాయివాడిని నమ్మినట్లేనని ఎద్దేవా చేశారు. దశాబ్దాల పాలనతో విసుగుచెందిన ప్రజలు ఆ పార్టీని పక్కన పెట్టారని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని కాంగ్రెస్, బీజేపీలు పగటికలలు కంటున్నాయన్నారు.

## శామ్ రెస్టారెంట్ యజమానితో కుమ్మక్కైన పట్నం మున్సిపల్ కమీషనర్




**ఇబ్రహీంపట్నం, మే 21 (అక్షర వెలుగు):** పట్నం మున్సిపల్ అధికారులు ప్రవర్తిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సుమారు పదకొండు మంది శామ్ రెస్టారెంట్ లో భోజనం తిని తీవ్ర అస్వస్థతకు గురయ్యారని ఫిర్యాదులు అందడంతో స్థానిక మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ గురువారం రెస్టారెంట్ సీజ్ చేయడం జరిగింది. కుళ్ళిన కలుషితమైన ఆహారపదార్థాలు, ఫ్రిజ్లో నిల్వ ఉంచిన మాంసం,చికెన్, ఆహార పదార్థాలు, దుర్వాసన వస్తున్నటువంటి అల్లం వెల్లుల్లి పేస్ట్ తాము స్వయంగా గమనించామని స్థానిక మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ వెల్లడించారు.తిరిగి 24 గంటలు కూడా గడవక ముందే ఎటువంటి విచారణ లేకుండా ఎలాంటి చర్యలు చేపట్టకుండా మరల రెస్టారెంట్ను తెరవడం పై స్థానిక ప్రజల్లో మున్సిపల్ కమిషనర్ పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.సమగ్ర విచారణ జరపకుండా, ప్రజల ఆరోగ్యం పట్ల కూడా పట్టీపట్టనట్లు ఉండి,ఏ మాత్రం లెక్కచేయకుండా తిరిగి శామ్ రెస్టారెంట్ తెరవడం పై మున్సిపల్ కమిషనర్ అధికారులు అవినీతికి పాల్పడి, యాజమాన్యంతో కుమ్మక్కయి ఈ విధంగా ప్రవర్తిస్తున్నారని , స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది పూర్తిగా ప్రజల ఆరోగ్యంకి సంబంధించిన విషయం కాబట్టి కేవలం నామమాత్రంగా జరిమానా విధించి,ఎలాంటి విచారణ లేకుండా తిరిగి తెరిపించిన సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు ఎనలేనివి

### కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తుంకుంటా నర్సారెడ్డి



**సిద్దిపేట్, 21 మే (అక్షర వెలుగు):** మాజీ ప్రధాని, దివంగత నేత రాజీవ్ గాంధీ అటు కాంగ్రెస్‌కు ఇటు దేశానికి ఎనలేని సేవ చేశారని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తుంకుంటా నర్సారెడ్డి అన్నారు. శనివారం సిద్దిపేటలోని పొన్నాల వద్ద రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సదర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ జాతి నిర్మాణంలో యవతకు ప్రాధాన్యత కల్పించాలన్న ఉద్దేశంతో ఓటు కనిష్ట వయోపరిమితిని 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కుతుందని అన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి మహిళా సాధికారతకు కృషి చేసిన మహిళా పక్షపాతి రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొమ్మల యాదగిరి టిపిసిసి సభ్యులు గంప మహేందర్ టిపిసిసి సెక్రెటరీ నాయిని ని యాదగిరి సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు ఇమామ్ ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు సుంచు రమేష్ చిన్నకోడూరు మండల అధ్యక్షులు మిట్టపల్లి గణేష్, మండల అధ్యక్షులు రాములు, నారాయణరావుపేట్ మండల అధ్యక్షులు బర్మా రామచంద్రన్, గ్యాదరి మధు, అనీల్, గారిపల్లి వెంకట్, గయసుద్దీన్ హాసునుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## 21, 40 డివిజన్‌లలో పర్యటించిన మంత్రి గంగుల కమలాకర్ మేయర్ సునిల్ రావు

నగరపాలక సంస్థ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమీ పూజ

కరీంనగర్ ను సమస్యలు లేని నగరంగా మార్చడమే మా సంకల్పం



**కరీంనగర్, మే 21 (అక్షర వెలుగు):** భవిష్యత్ తరానికి కరీంనగర్ నగరాన్ని గొప్ప నగరంగా అందిస్తామని బీసి సంక్షేమం పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ అభివృద్ధిలో భాగంగా శనివారం రోజు మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునిల్ రావు 21,40 వ డివిజన్లలో పర్యటించారు. 40 వ డివిజన్ తులసి నగర్ లో స్థానిక కార్పోరేటర్ భూమాగౌడ్ తో కలిసి నగరపాలక సంస్థ 3 లక్షల నిధులతో మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునిల్ రావు డ్రైనేజీ నిర్మాణం పనులకు భూమీ పూజ చేసి ప్రారంభించారు. అనంతరం 21 వ డివిజన్ సీతారాంపూర్ లో స్థానిక కార్పోరేటర్ జంగిలి సాగర్ తో కలిసి సాయిబాబా దేవాలయం సందర్శించారు. మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునిల్ రావుకు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు.మంత్రి, మేయర్లు ప్రత్యేక పూజలు చేసి సాయిబాబాను దర్శించుకున్నారు. అనంతరం నగరపాలక సంస్థ 15 వ అర్థిక సంఘంకు చెందిన 30 లక్షల నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు భూమీ పూజ చేసి ప్రారంభించారు. పనులను వెంటనే ప్రారంభం చేసి నాణ్యతతో పూర్తి చేయాలని మంత్రి కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ సంధర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ... కరీంనగర్ నగర వ్యాప్తంగా ప్రతి డివిజన్ల పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు ప్రారంభించి ప్రజలకు మౌళిక వసతులు కల్పిస్తున్నామన్నారు. గత పాలకుల చేతుల్లో నగరం అభివృద్ధికి చాలా ధూరంగా ఉండేదని... రాబోయే రోజుల్లో కరీంనగర్ నగరాన్ని సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్ది... బావి తరాలకు గొప్ప నగరంగా మార్చి అందిస్తామన్నారు. నగరాన్ని సుంధరంగా మార్చి... తెలంగాణ రాష్ట్రంలోనే హైదరాబాద్ మహా నగరం తర్వత రెండో గొప్ప నగరంగా మార్చుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ సేవ్లా ఇస్లావత్, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణీ హరిశంకర్, కార్పోరేటర్లు దిండిగాల మహేష్, బోనాల శ్రీకాంత్, గంట కళ్యాణీ, తుర రాజేశ్వరి బాలయ్య, ఎస్ఈ నాగమల్లేశ్వర్ రావు, ఈఈ కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీకి నగర కాంగ్రెస్ ఘన నివాళి

రాజీవ్ చౌక్ సుందరీకరణ పనులు నిర్లక్ష్యంగా.. నాసిరకంగా చేస్తే ఊరుకునేది లేదు..

నామ్‌కే వాస్తేగా పనులు చేసి చేతులు దులుపుకుంటున్నారు

నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి



**కరీంనగర్, మే 20 (అక్షర వెలుగు):** ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని గత నాలుగు దశాబ్దాల క్రితం భారత్ లోకి తీసుకొచ్చి ప్రపంచ దేశాలతో పోటీపడేలా దేశాన్ని అగ్ర భాగాన నిలిపిన ఘనత మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ కే దక్కుతుందని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్ లో గల మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కోమటిరెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ మరో రెండు దశాబ్దాలు రాజీవ్ గాంధీ బ్రతికి ఉంటే ప్రపంచంలో ఇండియా సూపర్ పవర్ అయ్యేదన్నారు. సూర్య చంద్రులు ఉన్నంత వరకు రాజీవ్ గాంధీ ఈ దేశ ప్రజల గుండెల్లో సజీవంగా గుర్తు ఉంటారని చెప్పారు. కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ నుండి జరుగుతున్న రాజీవ్ గాంధీ చౌరస్తా సుందరీకరణ పనులు నాసిరకంగా, నామ్ కే వాస్తేగా, నిర్లక్ష్యంగా చేస్తున్నారని విమర్శించారు. నగరంలో ఇతర చౌరస్తా ల మాదిరిగా ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ల కూడళ్లను సుందరీకరించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అధికారం ఎప్పటికి శాశ్వతం కాదని, ఈరోజు మీరున్నారు..రేపు తాము అధికారంలోకి వస్తాం అని గుర్తేరుగాలని మేయర్ సునీల్ రావుకు సూచించారు. ఇలా జాతీయ నేతల, మహనీయుల విగ్రహాలను రాజకీయ, కుట్ర కోణంలో చూడొద్దని హితువు పలికారు. ఈకార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, రామిడి తిరుపతి రెడ్డి, లింగంపెల్లి బాబు, కుర్ర పోచయ్య, సత్యనారాయణ రెడ్డి, ముక్కా భాస్కర్, దేవేంద్రా, దన్నసింగ్, పొరండ్ల రమేశ్, జీడీ రమేశ్, అజ్మత్, శహింష, ఆమెర్, జీలకర్ర రమేశ్, మొసళ్ళ రాంరెడ్డి, మంద వెంకట్ రెడ్డి, మేకల నర్సయ్య, సర్వర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం సెంటర్ (ఈకేవైసీ)ను కార్యాలయం ఉమార్ ఖాన్ గూడలో ప్రారంభం

### కరాడి శ్రీలత అనిల్ కుమార్



**ఉమార్ ఖాన్ గూడ, మే 21 (అక్షర వెలుగు):** పిఎం కిసాన్ సమ్మన్ నిధి పథకం ఈ కేవైసీ కార్యాలయం ఉమార్ ఖాన్ గూడ లో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు .ఈ సందర్భంగా కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్ మాట్లాడుతూ ,పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద కేంద్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో ఏటా మూడు విడతలుగా ఆరు వేల రూపాయలు జమ చేస్తుంది. రైతుల జీవితాల్లో వెలుగులు కోసం కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ చేపట్టిన అద్భుత పథకమని ఈ పథకం కొనసాగాలంటే రైతులు తప్పనిసరిగా తదుపరి విడుత రైతుల ఖాతాల్లో రావాలి అనుకుంటే (ఈ కే వై సీ) నమోదు చేసుకోవాలని, రైతుల యొక్క సౌకర్యార్థం ఉమర్ ఖాన్ గూడ వార్డు కార్యాలయం నందు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ,రైతులందరూ విచ్చేసి తప్పనిసరిగా ఆధార్ కార్డు ,పాస్ బుక్ తీసుకువచ్చి మొబైల్‌కి వచ్చే ఓటీపీ ద్వారా తెలపడంతో తర్వాత వచ్చే విడత నగదు ఖాతాల్లో జమ అవుతుందని, లేని పక్షంలో తరువాత విడుత డబ్బులు రావని అందువల్ల ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఎంట్రీ చేసుకోవాలని, రైతులను అలాగే గ్రామంలోని రైతు సోదరీ సోదరీ మణులకు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్ల మల్లారెడ్డి కిసాన్ మోర్చా జిల్లా నాయకులు, నల్ల ధర్మారెడ్డి, బండారు దానయ్య బిజెపి మాజీ అధ్యక్షులు, బండారు పరమేష్, తుళ్ళ శంకరయ్య గౌడ్, గడ్డం బాలయ్య , వర్ద రంగనాథ్ గౌడ్, పుట్టల దీక్షిత్, చింతల పృద్వి తేజ, లక్ష్మా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో రాజీవ్ క్రాంతి సభ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్

### పోలమోని రామకృష్ణ యాదవ్



**ఇబ్రహీంపట్నం మే 21 (అక్షర వెలుగు):** మే 21న మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి వర్ధంతి సందర్భంగా జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బి వి శ్రీనివాస్ ఇంన్చార్జ్ అల్లవరు కృష్ణ ఆధ్వర్యంలో ఢిల్లీలోని తల్కతోరా స్టేడియంలో జరిగే “రాజీవ్ క్రాంతి” కార్యక్రమాన్ని హాజరైన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పోలమోని రామకృష్ణ యాదవ్ ఇబ్రహీంపట్నం నియోజక వర్గం నుండి ఢిల్లీకి సభకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి అనిల్ కుమార్ యాదవ్ , సుమయ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి , సోషల్ మీడియా రాష్ట్ర చైర్మన్ ప్రశాంత్, బెల్లం కొండ శరత్, అఖిల్ ఖాన్, జమ్మ ఐలేశ్ కురుమ, శ్రావన్ యాదవ్ మరియు జిల్లా యువజన కాంగ్రెస్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ,రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకుపోవడం కోసం తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

## హెూంగార్డు ను అభినందించిన పోలీస్ కమీషనర్



**కరీంనగర్, మే 21 (అక్షర వెలుగు):** కరీంనగర్ లోని దిగువ మానేరు జలాశయం (ఎల్ ఎం డి) లో శుక్రవారం నాడు ఆత్మ హత్యాయత్నం చేసు కోబోయిన బాలికను రక్షించిన లేక్ ఔట్ పోస్ట్ హెూంగార్డు మోహిసిన్ ను శనివారం నాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ వి సత్య నారాయణ అభినం దించారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి నగదు రివార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్య క్రమంలో అడిషనల్ డిసిపి లు ఎస్ శ్రీనివాస్(ఎల్ ఓ) జి.చంద్రమోహన్ (పరిపాలన) ఆర్ఐ మల్లేశం, ఆర్ఎస్ఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ 31 వ వర్ధంతి



**నాగార్జునసాగర్, మే 21 (అక్షర వెలుగు):** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 31 వ వర్ధంతి నీ పైలాన్ కాలనీలో లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పైలాన్ గాంధీ బజార్ లో జరిగిన కార్యక్రమంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగన్న, దీకొండ వేణు , వెంకటేశ్వర్లు జయరాం స్వామి ,రెడ్డి ,చంద్రకాంత్ మల్లికార్జున్ నాగరాజు సలీం తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష

### నిధుల విడుదలలో నిర్లక్ష్యం

### ఆందోళన చేసినా గుర్తించరా?: టీఆర్ఎస్

**న్యూఢిల్లీ, మే 21 (అక్షర వెలుగు):** కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులపై స్పష్టమైన హామీని ఇవ్వడంలో విఫలమైన కేంద్రంపై తమ పోరాటం కొనసాగుతుందని టిఆర్ఎస్ నేతలు అన్నారు. ధాన్యం సేకరణపై పార్లమెంట్ వేదికగా పోరాడినా కేంద్రంలో చలనం కానరావడం లేదని మంత్రి వేమలు ప్రశాంత రెడ్డి అన్నారు. మూడేవుల కోట్ల అదనపుభారం మోసతూ ప్రభుత్వం ధాన్యం సేకరణ చేపట్టిందన్నారు. సిఎం కెసిఆర్‌తో ఢిల్లీకి వచ్చిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కేంద్రం తీరుతో రాష్ట్రాలు ఇబ్బంది పడుతున్నాయని అన్నారు. ఇంతకాలం తాము సంయమనంతో వ్యవహరించామని అన్నారు. తమ ఎంపిలు పార్లమెంటులో పోరాడినా లాభం లేకుండా పోయిందన్నారు. కేంద్రం నీతి ఆయోగ్ ఏర్పాటు చేసినప్పుడు చేసిన ప్రకటనలకు తాజాగా అనుసరిస్తున్న విధానాలకు పొంతన లేకుండా ఉందన్నారు. నిధుల విడుదలలో తెలుగు రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందన్నారు. ఇటీవల అమిత్ షా నిధుల విడుదలలో ఏదో నకార్యం చేసినట్లుగా చెప్పారని మండిపడ్డారు. జిఎస్టీ ద్వారా వచ్చే నిధులను కూడా లెక్కచూపడం దారుణమన్నారు. రాజ్యాంగం మేరకు నిధుల విడుదల వస్తోందన్నారు. బిజెపి ఎంపిలు కూడా తప్పుదోవ పట్టించడం తగదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని వారు గుర్తించాలన్నారు. జీఎస్టీ బకాయిలు సహా రాష్ట్రానికి రావాల్సిన నిధులు సత్వరమే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధాన్యం సేకరణ విషయంలో కేంద్రం నాన్చుడు వైఖరిపై పార్లమెంటు లోపల, వెలుపల నిరసన వ్యక్తం చేశారు. కేంద్రం తెలంగాణపై చిన్నచూపు చూస్తోందని విమర్శించారు. ఈ సమస్య తెలంగాణకు సంబంధించిందే కాదని.. దాదాపు తొమ్మిది రాష్ట్రాలకు సంబంధిం చిందన్నారు. తమ ఎంపిలు పార్లమెంట్ వేదికగా ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. కావాలనే తెలంగాణపై కేంద్రం చిన్నచూపు చూస్తోందని ఆరోపించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులను ఇప్పటికైనా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నీతి ఆయోగ్ కింద మిషన్ భగీరథకు కేటాయించిన నిధుల విడుదలలో జాప్యం చేయడం సరికాదన్నారు. ఆర్థిక సంఘం బకాయిలు, గ్రామీణాభివృద్ధి నిధులు తక్షణమే విడుదల చేయాలని ఎంపీ నామా కేంద్రాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని సూచించారు. తెలంగాణకు రావాల్సిన జీఎస్టీ బకాయిలు, వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇతర నిధులన్ని వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని వేముల డిమాండ్ చేశారు.


## చిత్తవుతున్న ధాన్యం రైతులు

### దిక్కులేక దళారులను ఆశ్రయిస్తున్న రైతన్న

**ఆదిలాబాద్, మే 21 (అక్షర వెలుగు):** ఎన్నిచర్యలు తీసుకున్నా,అధికారులు పర్యవేక్షిస్తున్నా రైతుకు దళారుల బెడద తప్పడం లేదు. గత్యంతరం లేని రైతులు మధ్య దళారులకే విక్రయిస్తున్నారు. ధాన్యం అమ్మకాల్లో రైతులు ఏటా సమస్యలు ఎదుర్కొంటున్నా వారిని పట్టించుకోవడం లేదు. అకాల వర్షాలతో పంట దెబ్బతిని దిగుబడి తగ్గిందని ఓ వైపు ఆందోళన చెందుతుంటే మరోవైపు పంట కొనుగోళ్లు లేక కలవరపడుతున్నాడు. నిబంధనల పేరిట ప్రభుత్వరంగ సంస్థలు ఇబ్బంది పెడుతుంటే.. దళారులు ధర తగ్గించి పంట కొనుగోలు చేస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో జిల్లాల్లో దళారులది ఆడిందే ఆటగా మారింది. మొదట్లో పంట బాగానే ఉన్నా అకాల వర్షాల వల్ల పంట కొంత దెబ్బతింది. కొనుగోలులో అవకతవకలు జరుగకుండా ఉండాలనే ఆలోచనతో రైతులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులను కూడా జారీ చేశారు. మధ్య దళారులు రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముకోకుండా ఉండాలనే ఆలోచనతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయినా తేమశాతం పేరుతో తరుగు తీస్తున్నారు. అయితే అధికారులు నిబంధనలు పెట్టడంతో ఇప్పుడు పల్లెల్లోకి దళారులు వచ్చి నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. ఇందులో కూడా కొందరు తూకంలో మోసానికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పల్లెల్లో ఇలా ఏ గ్రామానికి వెళ్లినా మధ్య దళారులు ఇలా రైతుల ఇంటికి వెళ్లి తక్కువ ధరకే నేరుగాకొనుగోలు చేస్తున్నారు. ఇదంతా జరుగుతున్నా వ్యవసాయాధికారులుగానీ, మార్కెటింగ్ అధికారులుగానీ పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.




## తారక్ సరసన దిశాపటాని




ప్రస్తుతం అందరి దృష్టి ఎన్టీఆర్ 30 మీదే ఉంది. ముఖ్యంగా ఈ సినిమాలో తారక్ సరసన హీరోయిన్‌గా ఎవరిని మేకర్స్ ఎంపిక చేయనున్నారో.. అని చర్చలు మొదలయ్యాయి. ఆలియా భట్ ఎన్టీఆర్ 30లో హీరోయిన్ అని అంతకముందు వార్తలు వచ్చాయి. కానీ, పెళ్లి తర్వాత ఈ ప్రాజెక్ట్ నుంచి ఆమె తప్పుకుందని సమాచారం. దాంతో తారక్ సరసన పలువురు స్టార్ హీరోయిన్స్ పేర్లను పరిశీలించిన చిత్రబృందం, ఫైనల్‌గా ’లోఫర్’ సినిమాతో టాలీవుడ్‌కు హీరోయిన్‌గా పరిచయమైన దిశా పటానిని సెలెక్ట్ చేసినట్టు తెలుస్తోంది. హిందీలో వరుసగా సినిమాలు చేస్తూ క్రేజీ హీరోయిన్‌గా మారిన దిశా, సోషల్ మీడియాలో హాట్ హాట్ బికినీ షోస్‌తో సెగలు పుట్టిస్తోంది. సినిమాలకంటే కూడా ఇలా సోషల్ మీడియాలో తన ఫొటోస్ షేర్ చేస్తూనే వార్తల్లో నిలుస్తోంది. ఇప్పుడు ఈ క్రేజీ బ్యూటీని ఎన్టీఆర్ 30లో హీరోయిన్‌గా ఎంచుకుంటే ప్రాజెక్ట్‌కు ప్లస్ అవుతుందని చెప్పుకుంటున్నారు. చూడాలి మరి ఇందులో ఎంతవరకు నిజముందో ..అధికారిక ప్రకటన మేకర్స్ నుంచి ఎప్పుడొస్తుందో. కాగా, దిశా పటాని ప్రభాస్ - దీపిక పదుకోన్ నటిస్తున్న ’ప్రాజెక్ట్ ఐ’ లో కీలక పాత్రలో నటిస్తోంది.

## యజుర్వేద్, రచన జంటగా నటించిన చిత్రం చిత్తం మహారాణి




యజుర్వేద్, రచన జంటగా నటించిన చిత్రం చిత్తం మహారాణి. కాశీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను జెఎస్ మణికంఠ, టీఆర్ ప్రసాద్ రెడ్డి సంయుక్తంగా నిర్మించారు. సునీల్ ముఖ్య పాత్రలో నటించాడు. శనివారం ఈ సినిమా నుంచి టీజర్ మొదలైంది. ఇందులో హీరోయిన్ వెనకాల పడుతూ కనిపించాడు హీరో. 'అయినా ఈ రోజుల్లో ప్రతివాడిదీ లవ్ మ్యారేజే సర్.. సక్సెస్ అయిందనుకోండి వాడి లవర్‌ని చేసుకుంటాడు, ఫెయిల్ అయింద నుకోండి వేరేవాడి లవర్‌ను చేసుకుంటాడు' అని హీరో చెప్పిన డైలాగ్ బాగుంది. మొత్తంగా ఓ ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీని తెరపై చూపించే ప్రయత్నం చేసినట్లు కనిపిస్తోంది. గౌర హరి అందించిన సంగీతం బాగుంది. ఈ మూవీకి కార్తీక్ శ్రీనివాస్ ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నాడు.

## భగత్ సింగ్ సెట్స్‌పైకి వెళ్లేది అప్పుడే



గబ్బర్‌సింగ్’తో బాక్సాఫీస్‌ని ఊపేసిన కలయిక పవన్‌కల్యాణ్-హరీష్‌శంకర్‌లది. ఆ ఇద్దరూ కలిసి చేయబోతున్న సినిమా 'భవదీయుడు భగత్‌సింగ్’. ఇదో మంచి సినిమాగా నిలుస్తుందని, ఈ మూవీలో పవన్ డైలాగ్స్ ప్రత్యేకంగా నిలుస్తాయని డైరెక్టర్ హరీస్ శంకర్ అన్నారు.. అవి ప్రేక్షకుల్ని విపరీతంగా ఆకట్టుకుంటాయి. ఇక ఆయన చార్మింగ్ లుక్‌లో కనిపిస్తారు. మొత్తంగా సినిమాను బాగా ఆస్వాదిస్తారు. ఆగస్టులో సినిమా సెట్స్‌పైకి వెళ్తుంది.’ అని అన్నారు. కాగా, ఈ మూవీని మైత్రీ మూవీస్ సంస్థ నిర్మిస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం సమకూర్చగా.. చోటా కె ప్రసాద్-కూర్పు, రామ్ లక్ష్మణ్-పోరాటాలు, అయనాంక బోస్-ఛాయాగ్రహణం అందిస్తున్నారు. ఇక ఈ చిత్రంతో పాటు పవన్ ప్రస్తుతం క్రిష్దర్శకత్వంలో 'హరిహరవీరమల్లు' మూవీలో నటిస్తున్నారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com